



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 30 మే 2026 పేజీలు : 04


# అక్రమాల నీడలో రీసర్వే

- అధికారులను మభ్యపెట్టి ఆన్‌లైన్ రికార్డులు
- డిపట్టా లేకపోయినా సెక్షన్ 22ఏలో నమోదులు..?

**పుట్లూరు, మే 29 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమం పలు ప్రాంతాల్లో వివాదాలకు దారితీస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూ రికార్డులను పారదర్శకంగా మార్చి రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని కొందరు అక్రమార్కులు తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ భూములు, చెరువు పోరంబోకు, రహదారి భూములు, వాగు పోరంబోకు భూములను కొందరు వ్యక్తులు అధికారులను మభ్యపెట్టి ప్రభుత్వ అనుమతి లేకున్నా తమ పేర్లపై ఆన్‌లైన్ చేయించుకున్నారనే ఆరోపణలు గ్రామాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పాత రికార్డులను మార్పులు చేసి, నకిలీ ఆధారాలు సమర్పించి భూములను వ్యక్తిగత ఆస్తులుగా చూపిస్తూ రీ సర్వే చేయించుకొని వాటికి కూడా ల్యాండ్ పార్సిల్ నెంబర్ నమోదు చేయించుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**సెక్షన్ 22ఏలో నమోదులపై అనుమానాలు :**

భూముల రిజిస్ట్రేషన్ నిషేధానికి సంబంధించిన సెక్షన్ 22ఏ జాబితాను 2018సంవత్సరములో రెవెన్యూ అధికారులు నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపడం జరిగింది. కాగా అందులో ప్రభుత్వ భూములైన రాళ్ళగుట్టలను సైతం ఎటువంటి ఆధారాలు లేకపోయినా వెబ్ ల్యాండ్ నందు తమ పేర్లను నమోదు చేసుకొన్నారు. కాగా కొందరు ప్రభావశీలు లు అక్రమంగా భూములను తమ ఆధీనంలోకి తీసుకొని అదే భూములను రక్షిత జాబితాలలో నమోదు చేయించుకొని రీ సర్వే కూడా చేయించుకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. అధికారుల నిర్లక్ష్యం లేదా కుమ్మక్కుతో ఈ వ్యవహారాలు జరిగాయని ప్రజలు మండిపడు తున్నారు. రీసర్వేలో బయటపడుతున్న అక్రమాలు మండలం లోని అరకటవేముల, నారాయణపల్లి,



రీసర్వే చేస్తున్న సర్వే అధికారులు (ఫైల్‌ఫోటో)

చింతకుంట, కందికాపుల, గండ్లపాడు, చిన్నమల్లేపల్లి, తదితర గ్రామాల్లో పాత ఫీల్డ్ మ్యాపులు, అడంగల్‌లు, 1-బీటీ రికార్డులు పరిశీలించగా అనేక చోట్ల ప్రభుత్వ భూములు వ్యక్తుల పేర్లపై కనిపిస్తున్నాయని సమాచారం. కొన్నిచోట్ల అసలుహద్దులు మారిపోయి, ప్రభుత్వస్థలాలు ఆక్రమణకు గురైన ట్లు స్థానికులు చెబుతున్నారు. సర్వేబృందాలు భూములకొలతలు చేపట్టినప్పుడు వివాదాలు వెలుగులోకివస్తున్నాయి. దశాబ్దాలుగా గ్రామప్రజల అవసరాలకు ఉపయోగిస్తున్న భూములు ఒక్కసారిగా ప్రైవేటు వ్యక్తుల పేర్లపై ఎలా వచ్చాయంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో పాఠశాలలు, రహదారులు, స్మశానాలు, చెరువు కట్టలు వంటి ప్రభుత్వ అవసరాల భూములు కూడా అక్రమంగా రికార్డుల్లో మార్పులు చెంది ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఉన్నతాధికారుల దృష్టికి ఫిర్యాదులు :**

ఎటువంటి ప్రభుత్వం డిపట్టా మంజూరు లేకుండా తమ పేర్లను నమోదు చేసుకొని రీ సర్వే పూర్తి అయిన వ్యవహారాలపై సర్వే అధికారులను అడిగితే పొంతన లేని సమాధానాలు వ్యక్తం చేస్తున్నారని పలువురు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. అక్రమ రికార్డులపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రీసర్వేలో జరిగిన తప్పిదాలను సరిదిద్ది అసలైన రికార్డులను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

**నిపుణుల అభిప్రాయం :** భూ నిపుణుల అభిప్రాయం ప్రకారం రీసర్వే సమయంలో పాత సెటిల్మెంట్ రికార్డులు, అడంగల్‌లు, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్స్ (ఎఫ్ఎంబి) సమగ్రంగా పరిశీలిస్తే మాత్రమే నిజమైన హద్దులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. లేదంటే ప్రభుత్వ భూములు శాశ్వతంగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆన్‌లైన్ చేయించిన వారిపై, సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రీ సర్వే పేరుతో జరుగుతున్న అక్రమాలపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు.


వార్తకు శుభాకాంక్షలు
ప్రజల చేతిలో పాశుపతాస్త్రంలా వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ.. ఇట్లు
షబాన, విఆర్ఓ, యల్లనూరు
మన్మథరెడ్డి, విఆర్ఓ, కల్లూరు
దిలీప్, విఆర్ఓ, 85 నిట్టూరు
శివప్రకాష్, విఆర్ఓ, తిరుమలాపురం
కేశవరెడ్డి, విఆర్ఓ, పాతపల్లి
నరసింహులు, విఆర్ఓ, చిలమకూరు
రాము, తహాశీల్దార్, యల్లనూరు
రామచంద్ర, విఆర్ఓ, బొప్పేపల్లి
నాగముని, విఆర్ఓ, సింగవరం
సత్యనారాయణ, విఆర్ఓ, గొడ్డుమర్రి
యమున, విఆర్ఓ, చింతకాయమంద
రేణుక, విఆర్ఓ, బుక్కాపురం



వార్తకు శుభాకాంక్షలు
ప్రజల చేతిలో పాశుపతాస్త్రంలా వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ.. ఇట్లు
కరుణసాగర్, ఎంపిడిఓ, యల్లనూరు
మనోహర్‌బాబు, ఇఓఆర్‌డి, యల్లనూరు
సలీం, పంచాయతీ సెక్రటరీ, యల్లనూరు
హర్షవర్ధన్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, గొడ్డుమర్రి
సరోజ, పంచాయతీ సెక్రటరీ, 85 నిట్టూరు
మాబుసాబ్, పంచాయతీ సెక్రటరీ, వెన్నపూసపల్లి
నాగలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ, సింగవరం
రవితేజ, పంచాయతీ సెక్రటరీ, చింతకాయమంద
వెంకటనాయుడు, పంచాయతీ సెక్రటరీ, చిలమకూరు
హరికృష్ణ, పంచాయతీ సెక్రటరీ, దంతలపల్లి
సాయినాథ్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, కల్లూరు
ప్రవల్లిక, పంచాయతీ సెక్రటరీ, వెంకటాంపల్లి
అభిలాష్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, పెద్దమల్లేపల్లి
రాజేష్, పంచాయతీ సెక్రటరీ, తిరుమలాపురం
ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ, జంగంపల్లి
నర్మద, పంచాయతీ సెక్రటరీ, బుక్కాపురం
సూరుడు, పంచాయతీ సెక్రటరీ, పాతపల్లి



వార్తకు శుభాకాంక్షలు
సంచలనాత్మక వార్తా కథనాలు ప్రచురిస్తున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ... ఇట్లు
సలీంబాష, పిడి, అనంతపురం
కరుణసాగర్, ఎంపిడిఓ, యల్లనూరు
ఓబిరెడ్డి, ఏపిఓ, యల్లనూరు
సత్యమూర్తి, ఇసి, యల్లనూరు
యల్లనూరు మండల టెక్నికల్ అసిస్టెంట్లు
పురుషోత్తంనాయుడు, ప్రసాద్, కుళ్లాయిస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, హరికుమార్, నరేంద్ర
యల్లనూరు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు
వెంకటరామిరెడ్డి, తిమ్మంపల్లి
మల్లారెడ్డి, చింతకాయమంద
రాజకుళ్లాయప్ప, మేడికుర్తి
ఓబులేసు, యల్లనూరు
నాగభూషణం, వాసాపురం
ప్రభాకర్, గొడ్డుమర్రి
రాజశేఖర్, చిలమకూరు
చింతలరాయుడు, బుక్కాపురం
నాగ రవీంద్ర, వేములపల్లి
నిర్మల, 85 నిట్టూరు
వీరభూషణ్, కల్లూరు
తేజకుమార్‌రెడ్డి, దంతలపల్లి
మధుసూదన్‌రాజు, నీర్జాంపల్లి
శ్రీకాంత్, పాతపల్లి
దివాకర్‌నాయుడు, జంగంపల్లి
రామాంజినేయులు, సింగవరం
రిషికుమార్‌రెడ్డి, తిరుమలాపురం
మనోహర్, మల్లాగుండ్ల
శివకుమార్, వెంకటాంపల్లి



వార్తకు శుభాకాంక్షలు
సంచలనాత్మక వార్తా కథనాలు ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...
దొడ్లో రామాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్, యల్లనూరు
రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు, మేడికుర్తి
సదాశివారెడ్డి, టిడిపి నాయకులు, 85 నిట్టూరు
చల్లా చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్, పిఎం కొండాపురం
మోహన్‌నాయుడు, టిడిపి నాయకులు, సింగవరం
డిష్ రాము, టిడిపి నాయకులు, చింతకాయమంద
రత్నమయ్య, టిడిపి నాయకులు, చిలమకూరు
జనార్ధన్‌రెడ్డి, టిడిపి నాయకులు, అచ్చుతాపురం
రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు, బొప్పేపల్లి
మోహన్‌నాయుడు, టిడిపి నాయకులు, కోడుమూర్తి
శరత్‌కుమార్‌నాయుడు, టిడిపి నాయకులు, ఎస్.కొత్తపల్లి
వేణుగోపాల్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్, కూచివారిపల్లి


## సంక్షేమ హాస్టల్స్ ఇక ' నెట్ జీరో ' రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా

### మొదటి విడత 47 ఎంపిక

### గత నెల ఆరున జీవో ను విడుదల చేసిన ప్రభుత్వం




**అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త**

ప్రభుత్వ హాస్టల్స్ తో పాటు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే అనేక చర్య లు తీసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హాస్టల్స్, పాఠశాలలను నెట్ జీరో అండ్ హెల్తీ క్యాంపస్సుగా మారనున్నాయి. ఇందుకు సంబంధించి గత నెల 6న సాంఘిక సంక్షేమ శాఖ జీవోను కూడా విడుదల చేసింది. మొదటి విడతగా పలు హాస్టల్స్‌తో పాటు పలు రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశా లలను ఎంపిక చేయడం జరిగింది. అనంతపురం జిల్లాలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్లుగా మార్చడానికి హాస్టల్స్ ,రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఎంపిక చేయడం జరిగింది. మొదటి విడతలో అందులో మూడు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, ఆరు బీసీ హాస్టల్స్, నాలుగు బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్, 16 కేజీబీవీలు, 8 ఎస్సీ హాస్టల్స్, 9 ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్స్, ఒక ఎస్టి రెసిడెన్షియల్ స్కూల్ ఉంది. మొత్తం 33 రెసిడెన్షియల్ స్కూల్స్, 14 హాస్టల్స్ ఉన్నాయి. మొదటి విడత ఈ ఏడాది జూన్ 1 నుండి వచ్చే ఏడాది మే వరకు, రెండవ విడత 2027 జూన్ 1 నుండి 2028 మే వరకు. నాలుగు భాగాలుగా పను లు:ఎంపికైన రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ లో మొదట నెట్ జీరో ఎనర్జీ కింద సోలార్ రూఫ్ టాప్ లను ఇన్స్టాలేషన్ చేస్తారు. ఇందుకు పిఎం సూర్య ఘర్ నుండి నిధులు విడుదల చేస్తారు. దీనిని జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ చేస్తారు. అదేవిధంగా గ్రీన్ వాటర్ పేరుతో వర్షపు నీటి సేకరణ నిర్మాణాలు చేస్తారు. ఇందుకు వి.బి.జి రామ్ జి కింద నిధులు విడుదల చేస్తారు. వీటిని జిల్లా కలెక్టర్ లేదా డ్వామా పీడీ పర్యవేక్షణ చేస్తారు. నెట్ జీరో వాసెట్ పేరుతో జీవ వ్యర్థాల విచిన్నమైన గుంటలు, నిర్మాణాలు, రెండు బిన్ వ్యవస్థను అవలంబిస్తారు. ఈ స్వచ్ఛ కార్యక్రమానికి ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేస్తుంది. దీనిని జిల్లా కలెక్టర్ లేదా జిల్లా ఆంధ్ర స్వచ్ఛ కార్పొరేషన్ సంబంధిత అధికారి పర్యవేక్షణ చేస్తారు. అలాగే నెట్ జీరో కార్బన్ పేరుతో క్యాంపస్ లో అత్యధిక సాంద్రత గల మొక్కలు పెంపకం, కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేస్తారు. ఇందుకు పి ఆర్ అండ్ ఆర్ డి విభాగం వి బి జి రామ్ జి నిధులను వినియోగిస్తారు. దీనిని జిల్లా కలెక్టర్ లేదా డ్వామా పీడీ పర్యవేక్షణ చేస్తారు.జిల్లాస్థాయిలో కమిటీ :నెట్ జీరో హెల్తీ క్యాంపస్ లుగా హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లో మార్చడానికి చేపడుతున్న పనులకు సంబంధించి రాష్ట్రస్థాయి తో పాటు జిల్లా స్థాయిలో కూడా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్, మెంబర్స్ గా డ్వామా పీడీ, డిఆర్డిఏ పీడీ, హెడ్ క్వార్టర్ మున్సిపల్ కమిషనర్, సోషల్ వెల్ఫేర్ డీడీ, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ, బీసీ వెల్ఫేర్ డీడీ, మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి, ఎన్ఆర్ఈడిసి ఏపీ పీడీ ఉన్నారు.

# అధికార అండ..కరుగుతోంది కొండ..!

- మట్టికొట్టుకుపోతున్న నిబంధనలు..మామూళ్ల మత్తులో అధికారులు.!
- రాత్రి పూట తరలింపు..పగటిపూట లెక్కింపు - రాయల'చెరువ్వులో ఆగని విధ్వంసం
- మట్టిరూపంలో రూ.కోట్లను కొల్లగొడుతున్న వైనం




రాయల'చెరువ్వు గట్టు సమీపంలో గనులను తలపిస్తున్న అక్రమ తవ్వకాలు, రాయలచెరువులో ఊరగుట్టను ఊడ్చేస్తున్న మట్టి దొంగలు

**తాడిపత్రి, మే 29 ప్రభాతవార్త:**

చెరువులు, కాలువలు, వాగులు, వంకలు సరిపోలేదని కొండలు, గుట్టలపై పడి దోచుకుతింటున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. రైతుల పొలాలకు సమీపాన ఉన్న గుట్టలను తమ స్వార్థానికి వాడుకుంటూ ఆ తర్వాత సాగు చేసుకోవచ్చని ఆ రైతులను మభ్యపెడుతూ అక్రమ తవ్వకందారులు తమ పబ్బం గడుపుకుంటున్నారు. యాడికి మండలం రాయలచెరువులో భావి అవసరాలకు, భావి తరాలకు ఓ తీపి గుర్తుగా..ఎంతో దూరాలోచనతో నిర్మించిన రాయల 'చెరువ్వును కొందరు దుర్మార్గులు తమ దురాలోచనతో విధ్వంసానికి గురి చేస్తున్నారు. చెరువు మట్టితో రూ. కోట్లు దండుకున్నది చాలదన్నట్లు చెరువుకు రక్షణ గోడలను తలపించేలా ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన రిజర్వుకొండను, ఊరగుట్టను అక్రమంగా ఊడ్చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, రాత్రివేళల్లో పెద్ద పెద్ద యంత్రాల సాయంతో వందలాది టిప్పర్ల మట్టిని తరలించి గుట్టుచప్పుడు కాకుండా గుట్టగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత ధ్వంస రచన సాగుతున్నా నిలువరించాల్సిన భూగర్భగనుల శాఖ, రెవెన్యూ, ఫారెస్టు, జలవనరుల శాఖల అధికారులు మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**:రాయలచెరువులో ఆగని విధ్వంసం**

యాడికి మండలం రాయలచెరువులో సర్వే నం.705లో 522.70



యాడికి-కోనరోడ్డులో గుట్టలు తవ్వి..అక్రమాలకు తెరలేపి..!

ఎకరాల్లో విస్తరించిన చెరువు దోచుకున్నోడికి దోచుకున్నంత అనే రీతిలో అక్రమార్కుల జేబులు నింపుతోంది. రైతుల ప్రయోజనాన్ని సాకుగా చూపి ఓ స్థానిక నాయకుడు రూ. కోట్లు దండుకున్న వైనం చూసి ప్రజలు అసహ్యించుకుంటున్న తరుణంలోనే చెరువుకు ఇరువైపులా రక్షణ కవచాల్లా ఉన్న కొండను, గుట్టను కూడా కొల్లగొడుతుండటం విశేషం. ఈ రెండు రక్షణ గుట్టలు తరిగి పోయి కరిగిపోతే చెరువు ఉనికే ప్రశ్నార్థకంగా మారనుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాయలచెరువును నీటితో నింపేందుకు, ఆయకట్టుకు నీరందించే చర్యల గురించి ఎవరూ ఆలోచించరు గాని చెరువును చెరబట్టేందుకు రెక్కలు కట్టుకొని వాలుతున్నారని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల పాటు యథేశ్చగా ప్రభుత్వానికి చిల్లిగవ్వ చెల్లించకుండా చెరువు మట్టిని దోచుకున్న తీరు మరవక ముందే గుట్టను తవ్వేసి గ్రావెల్‌ను టిప్పరు రూ.3,500 లు వంతున యథేశ్చగా విక్రయిస్తూ రూ. లక్షలు మేస్తున్నారని స్థానిక నాయకులే విమర్శలు గుప్పిస్తున్నారు. ఊరగుట్టను కరిగించేసి చుట్టుపక్కల స్థిరాస్తి వ్యాపారులకు, ఫ్యాక్టరీ నిర్మాణాలకు, భవనాల బేసుమట్టాలు పూడ్చడానికి, అవసరం ఉన్నా లేకున్నా నిల్వ ఉంచుకోవడానికి సదరు గుట్టలోని మట్టిని తరలిస్తూ ప్రభుత్వాదాయానికి గండికొడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చేష్టలుడిగి చూస్తుండటం మిగతా 4 లో...

## పరిశ్రమలకు వేగవంతంగా అనుమతులు ఇవ్వండి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



డి ఐ ఈ పి సి సమీక్ష సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు, ఉత్పత్తి ప్రారంభానికి అవసరమైన అన్ని రకాల అనుమతులను నిబంధనల ప్రకారం నిర్దేశిత కాలవరిమితిలోగా వేగవంతంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ ( డిఐఇపిసి) సమీక్షా సమావేశం జిల్లాకలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతఏడాది విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్‌ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో కుదుర్చుకున్న ఒప్పందాలపురోగతిపై సమీక్షించారు. ఒప్పందాలు చేసుకున్న పరిశ్రమలు త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా ఏపీఐఐసీ జెడ్ఎమ్, డిఐసిజిఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌డీపీ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న పరిశ్రమలకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. నెడ్‌క్యాప్ ద్వారా జిల్లాలో చేపడుతున్న సౌరశక్తి (సోలార్) ఉత్పత్తి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించారు. ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో కలిసి పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై చర్చించి, నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపీ ఎంఎస్ఎంఈ ఈడీపీ/ఐడీపీ (202429) పాలసీ కింద దరఖాస్తు చేసుకున్న పరిశ్రమలకు రాయితీలను (సబ్సిడీలు) మంజూరు చేశారు.పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమలు తీరును సమీక్షించారు. ఈ సమావేశంలో జీఎం డీఐసీ నాగరాజు, జెడ్ఎం ఏపీఐఐసీ నాగముని, ఏపీఐఐసీ ప్రతినిధి శశికళ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, సిల్క్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హరికృష్ణ , హ్యాండ్లూమ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వార్తకు శుభాకాంక్షలు
సంచలనాత్మక వార్తా కథనాలు ప్రచురిస్తూ దూసుకెళుతున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...
ఎ.రామాంజులురెడ్డి, మాజీ సర్పంచు, తిరుమలాపురం
అశోక్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచు, వేములపల్లి

వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఓబులేసు, లైన్‌మెన్, యల్లనూరు
మల్లి, లైన్‌మెన్, చింతకాయమంద
రామ్మోహన్‌రెడ్డి, లైన్‌మెన్, తిమ్మంపల్లి
శ్రీకాంత్, లైన్‌మెన్, తిరుమలాపురం
పద్మనాభరెడ్డి, ట్రాన్స్‌కో ఎఇ, యల్లనూరు
మరియు ట్రాన్స్‌కో సిబ్బంది

వార్తకు శుభాకాంక్షలు
సంచలనాత్మక వార్తా కథనాలు ప్రచురిస్తూ ముందుకు సాగుతున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...
ఈశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు, గొడ్డుమర్రి
సూరి, వైసిపి స్టేట్ రైతు విభాగం జాయింట్ సెక్రటరీ, కల్లూరు
వనం రవి, వైసిపి స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ, 85 నిట్టూరు
అనుపూరి సుబ్బయ్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు, యల్లనూరు
దొడ్లో కిరణ్‌కుమార్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు, యల్లనూరు

వార్తకు శుభాకాంక్షలు
ప్రజల చేతిలో పాశుపతాస్త్రంలా వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..
సర్వేశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు, వేములపల్లి, యల్లనూరు మం॥
రాజశేఖర్‌రెడ్డి, వైకాపా నాయకులు, వేములపల్లి, యల్లనూరు మం॥

వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
చంద్రశేఖర్, MEO
పరమేశ్వర్ రెడ్డి, MEO 2
నరేంద్ర, మండల ఇంజనీర్
డాక్టర్ లోకేష్
సుప్రజ, హౌసింగ్ AE
రాజమని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్
సుప్రజ రెడ్డి, RWS JE
ముత్యాలప్ప, IKP APM

వార్తకు శుభాకాంక్షలు
వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ.. ఇట్లు
భోగాతి ప్రతాప్‌రెడ్డి, ZPTC, యల్లనూరు.

వార్తకు శుభాకాంక్షలు
వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తూ దూసుకెళుతున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ.. ఇట్లు
సుధాకర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి, యల్లనూరు
మధుకుమార్, AEO, యల్లనూరు

వార్తకు శుభాకాంక్షలు
సంచలనాత్మక వార్తా కథనాలు ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...
దేవన రామాంజులరెడ్డి, వైసిపి నాయకులు, బొప్పేపల్లి

వార్తకు శుభాకాంక్షలు
ప్రజల చేతిలో పాశుపతాస్త్రంలా వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..
రామలక్ష్మిరెడ్డి, కరస్పాండెంట్, శారదా విద్యామందిరం, పెద్దమల్లేపల్లి, యల్లనూరు (మం)

వార్తకు శుభాకాంక్షలు
సంచలనాత్మక వార్తా కథనాలు ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...
తరిగోపుల అనిల్‌కుమార్, సింగిల్‌విండో అధ్యక్షులు, యల్లనూరు మండలం

02ATP27.qxd:02ATP27.qxd 30/05/26 10:50 PM Page 1



## ఘనంగా గంగమ్మ పూజలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు



పూజ నిర్వహిస్తున్న దృశ్యం

బ్రమ్మసముద్రం, మే 29 ప్రభాతవార్త

మండలంలోని ముద్దలాపురం గ్రామంలోని నొమగడ్డ వంకలో గంగమ్మ పూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు ఈ పూజా మహోత్సవం శోభాయమానంగా సాగింది. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు గ్రామస్తులు, పార్టీ నాయకులు, భక్తులతో కలిసి వంక వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా గంగమ్మ తల్లిని వేడుకున్నారు.పూజా కార్యక్రమం అనంతరం ముద్దలాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రామన్న ప్రత్యేక ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన విందు భోజన కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా, నియోజకవర్గ సంక్షేమం కోసం కార్యకర్తలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముద్దలాపురం గ్రామ ప్రజలు, భక్తులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రవితేజ వెలుగు కార్యాలయం అకౌంటెంట్ V. నాగమణికి సన్మానం

బెలుగుప్ప మే 29ప్రభాత వార్త



నాగమణిని సన్మానిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండలవుం ం వితే జ మండల సమాఖ్యలో మండల సమాఖ్య ఈసీ సమావేశంలో గత 18 సంవత్స రాలుగా రవితేజ మండల్ సమాఖ్యకు అకౌంటెంట్గా పనిచేసి వేరే సంస్థకు కంప్యూటర్ ఆపరేటర్ గా వెళ్లినటువంటి వి నాగమణిని శుక్రవారం మండల సమాఖ్య ఈసీ మేంబర్లు యానిమేటర్లు సీసీలు ఏపీఎం కలిసి అకౌంటెంట్ నాగమణిని సన్మానించడం జరిగింది. గత 18 సంవత్సరాలుగా రవితేజ మండల సమైక్యలో అకౌంటెంట్గా ఎంతగానో సేవలు (నాగమణి అందించినా రని.. మండల సమాఖ్యకు ఆదాయాన్ని తీసుకురావడంలో.. కోటి 30 లక్షలు శ్రీనిధి నందు డిపాజిట్ చేయించి ప్రతిసంవత్సరము 85000 దాకా మండల సమాఖ్యకు ఆదాయం వచ్చేలాగా మండల సమాఖ్య జిల్లాలోనే రెండవ స్థానంలో నిలబడేందుకు సహాయ సహకారాలు అందించారని 18 సంవత్సరాలుగా నాగమణి మండల సమాఖ్యకు ఎనలేవి ఎనలేని సేవలు అందించారని అందరూ కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ కార్యదర్శి శ్రీవాణి కోశాధికారి గీతమ్మ గ్రామ సంఘం లీడర్లు..38 గ్రామ సంఘాల యానిమేటర్లు. ఏపీఎం సురేఖ సీసీలు శివప్రసాద్ మంజునాథ్. రాం ప్రభు.. నారాయణప్ప అటెండర్ లింగన్న పాల్గొనడం జరిగింది.

## తగ్గుపర్తి గ్రామంలో ఒక నెలలో ఒక గ్రామం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్

బెలుగుప్ప మే 29ప్రభాత వార్త

బెలుగుప్ప మండల పరిధిలోని తగ్గుపర్తిగ్రామంలో తహసీల్దార్ తీ. అనిల్ కుమార్ అధ్యర్యంలో ఒక నెలలో ఒక గ్రామం కార్యక్రమం.నిర్వహించడం. జరిగింది ఈ కార్యక్రమఉద్దేశం గ్రామంలోనీ రెవెన్యూ భూ సమస్య లను ఒక గ్రామంలో నెలలో నాలుగుసార్లు రెవెన్యూసదస్సులు నిర్వహించి సాధ్య మైనంతవరకు రైతులద్వారా గ్రామరెవెన్యూసమస్యలు పరిష్కారం చేయడమే ఈ కార్యక్రమంముఖ్య ఉద్దేశ్యంఈ నెలలో నిర్వహించి సదస్సులలో పై అధికారులకు నివేదికలు పంపి వాటిని పరిష్కార్నీ చేద్దామని అధికారులు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొనారు.

## ఎరడికేర గ్రామంలో ఒకనెలలో ఒకగ్రామం కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసిల్దార్

బ్రహ్మసముద్రం మే 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏరడికేర గ్రామంలో తహశీల్ దార్ సుమతి ఆధ్వర్యంలో ఒకనెలలో ఒక గ్రామం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం ఉద్దేశం గ్రామలోని రెవెన్యూ భూసమస్యలను ఒకగ్రామంలో నెలలో నా లుగుసార్లు రెవెన్యూ సదస్సులు నిర్వహించి సాధ్యమ్మైనత వరకురైతుల యొక్క గ్రామ రెవెన్యూ సమస్యలు పరోష్కారం చేయడమే ఈ కార్యక్రమం సదుద్దేశం ఈనెలలో నిర్వహించిన సదస్సులలో పై అ ధికారులకు నివేదికలు పంపి వాటిని పరిష్కర్నిచేదమని అధికారులు తెలియ చేసారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సుమతి ఆర్ ఐ నాగిరెడ్డి వి ఆర్ ఓ సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## 10వ తరగతి లెక్కలు పరీక్షకు 157 మంది గైర్హాజరు

ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త

10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన లెక్కలు పరీక్షకు 157 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప తెలిపారు. పరీక్షకు 4 కేంద్రాల్లో 675 మంది విద్యార్థులకు గాను 518 మంది హాజరయ్యారన్నారు. స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 183 మందికి గాను144 మంది హాజరుకాగా 39 మంది గైర్హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 169 మందికి గాను 128 మంది హాజరుకాగా 41 మంది గైర్హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 161 మందికి గాను 133 మంది హాజరు కాగా 28 మంది గైర్హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల పరీక్షా కేంద్రంలో 162 మందికి గాను 113 మంది హాజరుకాగా 49 మంది గైర్హాజరయ్యారు.

## కళ్యాణదుర్గం సబ్‌జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్

కళ్యాణదుర్గం టౌన్,మే 29, ప్రభాత వార్త



వంట గదిని తనిఖీ చేస్తున్న దృశ్యం

హైకోర్టు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ శుక్రవారం కళ్యాణదుర్గం సబ్‌జైలును శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం 21 సంవత్సరాల లోపు ఉన్న బాల నేరస్తులు ఎవరైనా జైలులో ఉన్నచో వారి వివరాలను కళ్యాణదుర్గం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్‌కు తెలియజేయాలనే దానిగ్యా తెలిపారు.తనిఖీలో భాగంగా జైలులోని బ్యారకులు, టాయిలెట్లు, వంటగది, స్టోర్‌రూమ్ మరియు రికార్డులను పరిశీలించారు. ఖైదీలను ఎన్ని రోజులుగా జైలులో ఉన్నారు, వారికి న్యాయవాది ఉన్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.న్యాయవాది లేని అర్హులైన ఖైదీలకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ద్వారా న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. అలాగే ఖైదీలకు వైద్య సేవలు అందుతున్నాయా, ఆహారం నాణ్యంగా ఉందా అనే విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రీటైనర్ లాయర్లు టి. హనుమంతరాయుడు, దిలీప్, న్యాయవాది మంజునాథ్, సబ్ జైలు హెడ్ వార్డర్ రవి, అనంతపురం కోర్టు సిబ్బంది ప్రభాకర్, ఫిరోజ్ ఖాన్, కళ్యాణదుర్గం కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మారెమ్మ దేవాలయమునకు 63వేలు విరాళం అందించిన మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి

కనేకల్లు మే 29 ప్రభాతవార్త



విరాళం అందిస్తున్న మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి

కనేకల్ మండలం మారంపల్లి గ్రామంలో గౌనసముద్ర మారెమ్మ దేవాలయమునకు 63 వేల రూపాయలు చందాని దేవాలయ సభ్యులకు శుక్రవారం అందించారు. వైఎస్ఆర్సిపి జిల్లా ట్రెజరీ ,మాజీ జెడ్పిటిసి సభ్యులు. నాగిరెడ్డి మారేంపల్లి గౌనసముద్ర మారెమ్మ దేవాలయం నిర్మాణం కోసం అక్షరాల 63 వేల రూపాయలు విరాళం అడిగిన వెంటనే ఇచ్చినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న హర్షం వ్యక్తపరచారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మనందరెడ్డి వైసిపి నాయకులు హళ్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వాల్మీకి సేవా సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలిగా సాకే అనిత

పెనుకొండ మే 29 ప్రభాతవార్త



వాల్మీకి సేవా సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు సాకే అనిత

శ్రీసత్యసాయి జిల్లా వాల్మీకి సేవా సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలుగా సాకే అనిత ను నియమిస్తూ రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర కోర్ కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. పెనుకొండ మండలం దుద్దేబండ గ్రామానికి చెందిన సాకే అనితఓబులేష్ లు వాల్మీకి సామాజిక వర్గం ను ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొని సామాజిక వర్గానికి సేవలందించినందున వారి సేవలను గుర్తించి ఆర్ వి ఎస్ ఎస్ కీలక కమిటీలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు శుక్రవారం ఆమె ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాల్మీకులను ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఉద్యమాలను బలోపేతం చేస్తామని తెలిపారు. తనను వాల్మీకి సేవ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలుగా నియమించిన రాష్ట్ర కమిటీకి, వాల్మీకి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనిత గతంలో ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఓవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే న్యాయశాస్త్రం చదివి ప్రస్తుతం విజయవాడ హైకోర్టు నందు న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

## మాదక ద్రవ్యాలను సమూలంగా అరికట్టాలి

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి , మే 29, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగమును సమూలంగా అరికట్టాలని సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ లు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు శ్రీ సత్యసాయి జిల్లాలో మాదక ద్రవ్యాల (నార్కోటిక్స్) జిల్లా స్థాయి ఎన్‌కార్డ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాత కేసుల్లోని నిందితులపై నిరంతరం నిఘా ఉంచి, వారిని బైండోవర్ చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని ఆదేశించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇకపై క్షేత్రస్థాయిలో అత్యాధునిక డ్రగ్ టెస్టింగ్ కిట్లను ఉపయోగించనున్నట్లు తెలియజేశారు. మత్తుపదార్థాల రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అనంతపురం అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్, డీపీఈఓ గోవింద నాయక్, ఏఈఎస్ నరసింహులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ల్యాండ్ కన్వర్షన్ లాక్ ను తెరవండి

అగళి, మే 29 ప్రభాతవార్త

అగ్రికల్చర్ భూములను అగ్రికల్చర్ భూములుగా కన్వర్షన్ చేయడానికి గతంలో రెవెన్యూ శాఖకు అవకాశం ఉండేది. కానీ దాన్ని పంచాయతీరాజ్ శాఖకు మార్చడం సచివాలయాల్లోనే కన్వర్షన్ చేయాలని నిర్ణయించారు. కానీ జియో పాస్ చేయకపోవడంతో అగ్రికల్చర్ ల్యాండ్లు నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌గా మార్చడానికి అవకాశం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కన్వెన్షన్ను అహుడాకు అప్పగించి ఆరునెలలైన ఇంతవరకు ఒకఅగ్రికల్చర్‌ల్యాండ్‌కూడా నాన్‌అగ్రికల్చర్ ల్యాండ్‌గా మార్చడానికి అవకాశం లేక తిప్పుతున్నారు. ఈకన్వర్షన్‌కు ఫీజులుకట్టినవారు, ఆభూములు కన్వెన్షన్ కాక ఇబ్బందులు పడుతున్నారు. కావున సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అగ్రికల్చర్ ల్యాండ్ కన్వర్షన్‌కు ఉన్న లాక్‌ను తొలగించి కన్వర్షన్‌కు అవకాశం కల్పించాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల సమస్యలే మా బాధ్యత ప్రజా సేవే మా ధ్యేయం..



ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర మే 29 ప్రభాతవార్త

ప్రజల సమస్యలే మా బాధ్యత - ప్రజా సేవే మా ధ్యేయం అని ఎమ్మెల్యే రాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించి ప్రజల సమస్యలను స్వయంగా వినడం జరిగింది. గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను ఎమ్మెల్యే కు అందజేశారు. మహిళలు, విద్యార్థులు, రైతులు తమ సమస్యలను వివరించగా, ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## క్రైస్తవుల సంక్షేమానికి... ప్రభుత్వం కట్టుబడి ఉంది

### -ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

గుత్తి, మే 29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సంక్షేమానికి, వారి అభ్యున్నతికి కట్టుబడి ఉందని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. స్థానిక లచ్చానుపల్లి రోడ్డులో ఉన్న బైబిల్ మిషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిమ సువార్త మహాసభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ హైట్రీ ప్రోగ్రాంకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండు లక్షల రూపాయలు దాకా పెంచుతూ క్రైస్తవుల పట్ల ఆయనకు అభిమానాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. పాస్టర్ల కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో 150 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. జెరూసలేం యాత్రకు వెళ్లే వారికి 60 వేల రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం స్వస్థతశాల నిర్వాహకులు రెవరెండ్ అద్భుతకుమార్, మణికుమారి తదితరులు ప్రత్యేక ప్రార్థనలు గావించి యేసు బోధనలను వినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, జిల్లా నాయకులు నౌషాద్, రవితేజ రవి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో మంత్రి సవిత తనయుడు జగదీష్ జన్మదిన వేడుకలు

పెనుకొండ మే 29 ప్రభాతవార్త



చిన్నారుల అనాధ ఆశ్రమంలో మంత్రి సవిత తనయుడు జగదీష్ జన్మదిన వేడుకలు

ఉండవల్లిలోని కరకట్ట వద్ద సీఎం చంద్రబాబు నివాసం సమీపంలో ఉన్న చిగురు అనాథ చిన్నారుల ఆశ్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తనయుడు జగదీశ్ సాయి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. అనాథ చిన్నారుల మధ్య జగదీశ్ సాయి తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి సవిత, ఆమె తనయుడు జగదీశ్ సాయి చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు.

## రహదారి భద్రతా నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్‌లు

పుట్టపర్తి(కలెక్టరేట్), మే 29, ప్రభాతవార్త

జిల్లాలో రహదారి ప్రమాదాలనివారణకు అన్నిశాఖలఅధికారులు సమన్వయంతో పనిచేసి, భద్రతా చర్యలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో ఎస్పీ సతీష్‌కుమార్, జిల్లా రవాణా అధికారి కరుణసాగర్ రెడ్డిలతో కలిసి రహదారి భద్రతపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ, నేషనల్‌హైవే (ఎన్ హెచ్44) పరిధిలోని కియాఫ్యాక్టరీ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నా, కియా యాజమాన్యం నుండి ఎలాంటి సహకారం, అభివృద్ధి పనులు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. హరిపురం క్రాస్, అమ్మవారిపల్లి, పుట్టపర్తి క్రాస్, దుద్దెబండ క్రాస్, గుట్టూరు క్రాస్ వద్ద తక్షణమే రంబుల్ స్ట్రిప్స్, రోడ్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలనీ, దెబ్బతిన్నరోడ్లకువెంటనే మరమ్మతులు చేపట్టాలనీ సూచించారు. బత్తలపల్లిలో ఆర్‌డిటి ఆసుపత్రి, తహసిల్దార్ కార్యాలయం, లింగారెడ్డిపల్లి క్రాస్‌వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున అక్కడ రంబుల్ స్ట్రిప్స్, సోలార్‌బ్లింకర్స్ ఏర్పాటుచేయాలని జాతీయరహదారుల అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట వాహనదారుల అప్రమత్తత కోసం డెలినేటర్స్ ఇన్‌స్టాల్ చేయాలన్నారు.రహదారి భద్రతాపనులకు అవసరమైనచోట సీఎస్ ఆర్ నిధులను ఉపయోగించుకోవాలని సూచించారు. పెనుకొండ మడకశిర రోడ్డులోని పాఠశాలలపరిసరాల్లో స్పీడ్‌బ్రేకర్లు, సైన్‌బోర్డులుఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఇసుక,కంకరలోడుతో నిర్లక్ష్యంగా వెళ్లే టిప్పర్లపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని రవాణా, పోలీస్ శాఖలను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రహదారులను నిరంతరం పర్యవేక్షించేందుకు పోలీస్, రవాణా, జాతీయ రహదారుల శాఖల సిబ్బందితోకూడిన "ప్రత్యేకటాస్క్‌ఫోర్స్"ను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఈసమావేశంలో పోలీస్, రవాణా, జాతీయ రహదారులు , పంచాయతీ రాజ్, రోడ్స్ బిల్డింగ్స్, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉరవకొండ పీఏసీఎస్‌లో పశువుల దాణా విక్రయ కేంద్రం ప్రారంభం

### వినియోగించుకోవాలన్న చైర్మన్ ప్యారం కేశవానంద

ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త



పశువుల దాణా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి దాననను పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ పి ఆర్ ఎం కేశవానంద తదితరులు

ఉరవకొండ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్)లో శుక్రవారం రైతుల ప్రయోజనార్థం పశువుల దాణా విక్రయ కేంద్రం ప్రారంభమైంది. పిఏసిఎస్ చైర్మన్ ప్యారం కేశవానంద లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులు కలిగిన రైతులు పశువుల దాణా విక్రయ కేంద్రాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పీఏసీఎస్ కు వంద 50 కేజీల పశువుల దాణా బస్తాలు కేటాయించగా పూర్తి ధర 1,105 రూపాయలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ రేగటి నాగరాజు, పిఏసిఎస్ సీఈవో మహమ్మద్ గౌస్, టిడిపి మండల కన్వీనర్ మోపిడి గోవిందు, ఏఎంసీ మాజీ చైర్మన్ బి.సి.మారెన్న, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, నాయకులు మరుట్ల ప్రభాకర్, మీనుగ వరప్రసాద్, ముష్టూరు రామకృష్ణ, ఇంద్రావతి ఓబులేసు, తిమ్మారెడ్డి, వన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్,మే29, ప్రభాత వార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎస్పి రవిబాబు

కళ్యాణదుర్గం రూరల్ మండలం పోలీసు స్టేషన్ పరిధిలోని గొల్ల గ్రామంలో మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు పోలీసు శాఖ మహిళలు, చిన్నారుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలపై జరిగే వేధింపులు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మహిళల హక్కులు, అత్యవసర సహాయ నంబర్లు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో గ్రామ మహిళలు, మహిళా అధికారులు, జీఎంఎస్‌కే సిబ్బంది, ఆశా మరియు అంగన్‌వాడీ వర్కర్లు, యువతులు, విద్యార్థినులు పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## వ్యక్తిగత ఎదుగుదలపై అవగాహన

- గంగంపల్లి పంచాయతీలో కిశోకి వికాసం కార్యక్రమం
- సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు

గోరంట్ల, మే 29 ప్రభాతవార్త



అవగాహన కార్యక్రమాల్లో సూపర్‌వైజర్

మండలంలోని గంగంపల్లి పంచాయతీ పరిధిలోని దిగువగంగంపల్లి, దిగువగంగంపల్లి తండా, ఎగువగంగంపల్లి గ్రామాల్లో ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలకు కెరీర్ మార్గదర్శకత్వం, విద్య అంటే ఏమిటి, విద్య యొక్క అవసరం, భారతదేశంలో విద్యా స్థాయి ఏమిటి వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి మాట్లాడుతూ వ్యక్తిగత మరియు సామాజిక ఎదుగుదలకు విద్య ప్రాథమికమైనదన్నారు. ఇది సామాజిక,ఆర్థిక అసమానతలు తగ్గించడం ద్వారా విమర్శనాత్మకంగా ఆలోచించడానికి ప్రశ్నించడానికి మరియు ప్రపంచాన్ని బాగా అర్థం చేసుకోవడానికి వారికి శక్తినిచ్చే జ్ఞానం నైపుణ్యాలు, విలువలతో వ్యక్తులను సన్నద్ధం చేస్తుందన్నారు. విద్య స్థిరమైన, సంతోషకరమైన జీవితానికి దోహదపడుతుందన్నారు. ఆర్థిక స్వాతంత్రం ఇస్తుందని, సమానత్వాన్ని పెంపొందిస్తుందని, స్వావలంబన ప్రోత్సహిస్తుందని, చట్ట విరుద్ధమైన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాన్ని తగ్గిస్తుందన్నారు. దేశం యొక్క ఆర్థిక శ్రేయస్సుకు దోహదం చేస్తుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యా వ్యవస్థలోఒక్కటైన భారతదేశ విద్యావ్యవస్థ 10+2 పద్ధతిని అనుసరిస్తుందని, విద్యా సంస్థల్లో నమోదు అయ్యే వారి సంఖ్యలో ఘనణీయమైన మెరుగుదల ఉన్నప్పటికీ బడి మానేసే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉందని, ముఖ్యంగా మాధ్యమిక స్థాయిలో విద్యార్థులను బడిలో ఉంచడానికి నిరంతర ప్రయత్నాల ఆవశ్యకతను సూచిస్తుందన్నారు. అందువలన బాలికలందరూ బాగా ఉన్నత విద్యను అభ్యసించాలని వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ రామలింగరాజు, యానిమేటర్లు గౌతమి, అంగన్‌వాడి కార్యకర్తలు మంజులబాయి, ఇందుమతి, వనిత, అంగన్‌వాడిసహాయకులు, బాలికలు పాల్గొన్నారు.

## ఇంటి నివేశన స్థలాల కోసం ఎంఆర్‌పిఎస్ ధర్నా

గుత్తి, మే 29 ప్రభాతవార్త




గుత్తిలో ధర్నా చేస్తున్న దృశ్యం

అర్హులైన నిరుపేద వాదిగలకు ఇంటి నివేశన స్థలాలు కేటాయించి, పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ రోడ్డులో సర్వే నెంబర్ 565లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదవి రాముడు, శివశంకర్, వెంకటేష్, అంజి, హరి, అశోక్, రవి, వినయ్, ఎల్లమ్మ, సుంకమ్మ, రంగస్వామి, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

03ATP29.qxd:03ATP29.qxd 30/05/26 11:26 PM Page 1



## రేపు కనకదాస ప్రతిభ పురస్కారాలు అందచేత

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 31న ఆదివారం నగర శివారు గుత్తి రోడ్‌లో ఉన్న శ్రీకనకదాస కల్యాణమండపంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ఇవ్వనున్నట్లు సంఘం అధ్యక్షులు ఆర్వేటి పద్మావతి, ప్రధాన కార్యదర్శి మంగళకుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసా రథి, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి తమ్ముడు ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బీర్ల పవనకుమార్, ఇంటిలి జెంట్ ఎస్పీ గుండ్లమడుగు మడుగు వెంకటరాముడు, రిటైర్డ్ ఎస్పి దొక్కా నాగేశ్వరప్ప, వైజాగ్ ఆర్‌డిఓ మధులత, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే లు, మాజీ ఎంపిలు, ఇతర ప్రజాప్రతినిధులు అంతా హాజరు అవుతు న్నారన్నారు. కావున ఉమ్మడి జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు, తల్లితం డ్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఏపీటీఎఫ్ నూతన రాష్ట్ర కమిటీలో అనంతపురం జిల్లాకు సముచిత స్థానం



ఎం.వెంకటసుబ్బయ్య, ఆర్.శ్రీనివాస్‌నాయక్, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.మహ్మద్ రఫిక్, కె.వెంకటరెడ్డి, ఎస్.భాస్కర్

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నూతన జనరల్ కౌన్సిల్ సమావేశంలో అనంతపురం జిల్లా నుండి ఏపీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎం. వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శిగా ఆర్.శ్రీనివాస నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు(ఉర్దూ)గా యు.మహమ్మద్ రఫీక్, అనుబంధ కమిటీ నందు ఐపియ జాతీయ కౌన్సిలర్‌గా కె.వెంకటరెడ్డి, రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులుగా ఎస్. భాస్కర్ గార్లను ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ నందు అనంత పురం జిల్లాకు అగ్రస్థానం కల్పించడం పట్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు రవీంద్ర,హనుమప్ప గార్లు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయుటకు అహర్నిశలు శ్రమిస్తామని తెలియజేయడం జరిగింది.

## కట్టుదిట్టంగా 10వ తరగతి పరీక్షలు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే2026కు సంబంధించి శుక్రవారం అనంతపురం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.శ్రీనివాస రావు తెలిపారు. మ్యాథమెటిక్స్ పరీక్షకుగాను జిల్లాలో 34 సెంటర్స్‌లలో ప్రైవేట్ అభ్యర్థులు (4865 ఎస్ఎస్‌సి) (ఏపీఓఎస్ఎస్ 525+ ఇంటర్671) మందికి గాను (3867ఎస్ఎస్‌సి) (ఏపీఓఎస్ఎస్ 459+ఇంటర్603) (998ఎస్ఎస్‌సి) (ఏపీ ఓఎస్ఎస్ 66+ ఇంటర్ 68) మంది గైర్హాజరు అయ్యారు. మరియు హాజరు శాతం 79 శాతం నమోదు అయినది 05 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 33 సెంటర్లను అనంత పురం జిల్లా విద్యాశాఖాధికారి బి.శ్రీనివాస రావు 04 సెంటర్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా మొత్తం 37 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా నందు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయనిగారు తెలిపారు.

## పట్టుచీర ప్రాముఖ్యత గురించి... ధర్మవరం డిజైనర్ ను అడిగి తెలుసుకున్న కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్...!

ధర్మవరం,మే29,ప్రభాతవార్త

విజయవాడలో ఇంటర్నేషనల్ నోవాటల్‌లో శుక్రవారం జాతీయ చేనేత ప్రముఖుల సమావేశాన్ని ఖినిర్వ హించారు. ఈ సమావేశానికి ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ జూజురు నాగరాజు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కేంద్ర చేనేత జౌళీశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ధర్మవరం పట్టుచీరల విశిష్టతలను, కార్మికుల నైపుణ్యాన్ని, డిజైనింగ్ ప్రాముఖ్యత గురించి క్షున్నంగా వివరించారు.

ముఖ్యంగా మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ధర్మవరంకు కేటాయించినందుకు డిజైనర్ నాగరాజు ధర్మవరంనేతన్నల తరపున కేంద్ర మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ధర్మవరం చేనేత కార్మికుల తరపున కైలాసంలో కొలువైన శివ,పార్వతుల పట్టువస్త్రాన్ని కానుకగా కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు డిజై నర్ అందజేశారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర చేనేత జౌళిశాఖ మంత్రి సవిత, టీటీడీ బోర్డు మెంబరు సుచిత్ర యెల్లా, స్పెషల్ ఆఫీసర్ సిసోడి యా, ఏపీ హ్యాండ్లూమ్ కమీషనర్ రేఖా రాణి పాల్గొన్నారు.



పట్టుచీర తయారీపై కేంద్ర చేనేత మంత్రిగిరిరాజ్ సింగ్ కు వివరిస్తున్న డిజైనర్ నాగరాజు.

## డిఎస్సీ నిర్వహణపై సిబిఐ విచారణ జరిపించాలి

### - వైసిపి విద్యార్థి విభాగం నేతల డిమాండ్

అనంతపురం సిటీ, మే 29 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన మెగా డిఎస్సీపై సిబిఐ విచారణ జరిపించాలని వైసిపి విద్యార్థి విభాగం నేతలు డిమాండ్ చేశారు. మెగా డిఎస్సీలో జరిగిన అక్రమాలపై వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించి ఉరి తాళ్లతో నిరసనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన డిఎస్సీ పరీక్షల్లో అనేక అక్రమాలు, ఆరోపణలు, గందరగోళం, ప్రశ్న పత్రం లీకేజీ, టెక్నికల్ సమస్యలపై సిబిఐ విచారణ జరిపించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. మెగా డిఎస్సీ పేరుతో పరీక్షలు నిర్వహించి నప్పటికీ ఉద్యోగాల భర్తీలో పారదర్శకత లోపించడం వల్ల అసలైన నిరుద్యో గులకు అన్యాయం చేకూరిం దన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కోటా పేరిట అన ర్హులకు అవినీ తికి పాల్పడి పెద్ద పీట వేయడం వల్ల అర్హుల కు అన్యాయం చేకూరిందన్నారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను భర్త రఫ్ చేస్తే సమగ్ర విచారణలో పారదర్శకత ఏర్పడుతుందని వారు పేర్కొ న్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నవీన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాశీరామ్ నాయక్, రాష్ట్ర నాయ కులు సుధీర్‌రెడ్డి, షేక్షా, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాయల్, మంజు నాథ్‌రె డ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నిశాంత్‌రెడ్డి, అశోక్, గంగశివుడు, సాయి నితిన్, నాగరాజు గౌడ్, అర్బన్ అధ్యక్షులు కైలాష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న వైసిపి విద్యార్థి విభాగం నేతలు

## 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు తరలిరండి

అనంతపురము, మే 29 ప్రభాతవార్త బ్యూరో

శ్రీశ్రీ కళావేదిక, చైతన్య సారస్వత పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో జరగనున్న 7వ ప్రపంచ సాహిత్య మహాసభలకు తరలిరావాలని పలువురు కవులు శుక్రవారం పిలుపునిచ్చారు. అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో సుదీర్ఘ సాహిత్య యాత్రలో భాగంగా, ఈసారి రాజమహేంద్రవరంలో కళల సృజనోత్సవం రెండు రోజుల పాటు జూన్ 6, 7 (శనివారం, ఆదివారం) తేదీలలో రాజమహేంద్రవరం, గోదావరి గ్లోబల్ యూనివర్సిటిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోడపత్రి కలను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు ఈ.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ఉపాధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ పతికి రమేష్ నారాయణ, హైకోర్టు న్యాయవాది, బిసిఆర్‌పిఎస్ అధ్యక్షులు సాకే నరేష్, కాకర్ల నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. తెలుగు భాషకు విశేష సేవలందిస్తూ, సాహిత్య, సాంస్కృతిక రంగంలో నిరంతర కృషి చేస్తున్న చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో ఏర్పాట్లు ఘనంగా చేశామన్నారు. కిమ్స్ ఫౌండర్ ఛైర్మన్, గోదావరి గ్లోబల్ యూని వర్సిటీ ఛాన్సలర్ చైతన్య రాజు సంపూర్ణ సహకారంతో నూతనోత్తేజం కలిగిందన్నారు. ఈ మహత్తర సాహిత్య యజ్ఞానికి శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రణాళికా ధికారి, విశ్రాంత డిఈఓ, ప్రముఖ రచయిత డా.టి. పార్థసారధి నేతృ త్వంలో, జాతీయ అధ్యక్షురాలు, ఏపీ ప్రభుత్వ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ కవయిత్రి గడ్డం ఈశ్వరీ భూషణం పర్యవేక్షణలో సాగనుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1600 మంది కవులు, కళాకారులు, రచయితలు ఉచితంగా నమోదు చేసుకున్నారని వివరించారు.



గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

## మై భారత్ ఆధ్వర్యంలో యువతకు యువజన సంఘాల ఏర్పాటుపై అవగాహన

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్, అనంతపురం ఆధ్వర్యంలో యువతకు యువజన సంఘాల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జి జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి. జీవన్ కుమార్, కె.జయ మారుతి, ఎస్సార్ ఏడ్యూకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, శ్రీధర్స్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వి.శేషు కుమార్, పిపిఎం.కో ఆర్డినేటర్ సి.నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. దేశంలో ఉన్న 15 నుంచి 29 సంవత్సరాల వయ సు కలిగిన యువత, సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వా ములు కావాల ంటే తప్పకుండ మీరు కొంత మంది మిత్రులతో కలిసి యువజన సంఘాలను ఏర్పాటు చేయాలి అని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు బి. రాము, పావని, జ్ఞానస్కంద, గోపి, మమతా మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.



యువతకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ప్రారంభమైన ఉపాధ్యాయుల జ్ఞాన ప్రకాష్ 3ఎఫ్ఎల్ఎన్ డిఆర్‌పిల శిక్షణ కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, మే 29 ప్రభాతవార్త

స్థానిక రాప్తాడు మండలం గొల్లపల్లి సమీపంలో ఉన్న మాంటిసోరి ఎలైట్ పాఠశాలలో శుక్రవారం అనంతపురం, సత్యసాయి జిల్లాల జ్ఞాన ప్రకాష్ ఇయర్ త్రి ఎఫ్ఎల్ఎన్‌డి ఆర్‌పిల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఇంచార్జ్ డిఇఓ శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి శిక్షణ కార్యక్రమం గురించి మాట్లాడుతూ.. జ్ఞాన ప్రకాష్ ఎఫ్ఎల్ఎన్‌లో గతంలో ఇయర్-1 ఇయర్-2 పూర్తి చేశామని ప్రస్తుతం ఇయర్-3 శిక్షణ కార్యక్రమం తీసుకుంటున్నామని ఈ శిక్షణ వల్ల ప్రతి పాఠశాలలోని విద్యార్థుల భాష, గణిత అంశాలలోని అభ్యసనకు సంబంధించి విషయాలను కెఆర్‌పిలు విజయవాడలో శిక్షణ పొంది వచ్చారు వారు ఉమ్మడి జిల్లాలోని 189 మంది డిఆర్పిలకు ఉత్తమమైన శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అనంతపురం సమగ్ర శిక్ష ఏఎమ్ఓ పి.వేణుగోపాల్, రాప్తాడు మండల విద్యాశాఖ అధికారి కుల్లాయప్ప, సమగ్ర శిక్ష ఏపీసీ టీ శైలజ తదితరులు మాట్లాడారు. ఈ శిక్షణా కార్యక్రమంలోకీ రిసోర్స్ పర్సన్స్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ డిఇఓ శ్రీనివాస రావు

## ప్రజా సమస్యలు వేగవంతంగా పరిష్కారానికి ప్రజాదర్బార్ - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మే 29 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల నుంచి వచ్చిన నాయకులు, ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు.



అర్జీలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## డాల్ అనురాధకు రాష్ట్రస్థాయి పురస్కారం

శింగనమల, మే 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని సోదనపల్లి గ్రామానికి చెందిన డాల్ అనురాధ ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించింది. శుక్రవారం విజయ వాడలో నిర్వహించిన స్టేట్ ఫస్ట్ ర్యాంక్ మెరిటోరియస్ అవార్డ్ ని డాల్ అనురాధ తల్లి, దండ్రులతో కలిసి రాష్ట్ర స్థాయి ప్రతిభా పురసాకరం అందుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినీ డాల్ అనురాధ మాటాడుతూ.. తనకి ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడతూ..తన కూతు రు ఈ అవార్డు అందుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందని, వారు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న డాల్ అనురాధ

## వైఎస్ఆర్‌సిపి పబ్లిసిటీ వింగ్ మండల అధ్యక్షులుగా దాసరి వెంకటరమణ

శింగనమల, మే 29 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అనుబంధ కమిటీలో శింగనమల మండలానికి చెందిన నాగలగుడ్డం గ్రామానికి చెందిన దాసరి వెంకటరమణ, వైఎస్ఆర్‌సిపి పబ్లిసిటీ వింగ్ మండల అధ్యక్షులుగా ఆ పార్టీ నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్‌కు మండల పరిధిలోని పలువురు మండల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వైఎస్ఆర్‌సిపి బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఆలయ భూములు కౌలు వేలం

### - రూ.5.05 లక్షల ఆదాయం

యల్లనూరు, మే 29 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలోని లక్ష్మీవెంకటరమణస్వామి ఆలయం, శివాలయం భూములకు సంబంధించి శుక్రవారం కౌలు వేలం నిర్వహించారు. దీంతో ఆయా ఆలయాలకు 5,05,500 రూపాయల ఆదాయం సమకూరి నట్లు ఆలయ ఈఓ ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా లక్ష్మీవెంకట రమణస్వామి ఆలయంకు సంబంధించి భూముల కౌలు వేలంలో 2.94 లక్షల రూపాయలు, శివాలయంకు సంబంధించి భూముల కౌలు వేలంలో 2,11,500 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఈఓ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ రంగస్వామినాయుడు. కౌలు రైతులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సం ఘటనలు జరగకుండా ఎస్ఐ రామాంజనేయరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

తాడిపత్రిఅర్బన్, మే 29 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం లో శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింస్వామి కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. స్వామి వారి జన్మనక్ష త్రం స్వాతి నక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామి వారికి సుప్రభాతసేవ, నవకలశ స్నపన, తిరుమం జనసే వ, తోమాలసేవ, సహస్రనామార్చానసేవ, మహా నివేదన శాత్తుమొరై, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగము నిర్వహించారు. అదేవిధంగా శ్రీదే వి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ప్రాకారోత్సవం, తదితర పూజా కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



లక్ష్మీనరసింహస్వామిని అలంకరించిన దృశ్యం

## కోన రంగనాథస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

తాడిపత్రిఅర్బన్, మే 29 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన రంగనాథస్వామి దేవస్థానం హుండీని శుక్రవారం లెక్కించారు. పర్యవేక్షణ అధికారి ఎంవి సుబ్రమణ్యం, ఆలయ ఇఒ సి.రామాంజనేయులు ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. భక్తులు స్వామివారికి కానుకల రూపంలో సమర్పించిన 8 నెలల 10 రోజుల కాలానికి సంబంధించి హుండీని లెక్కించగా మొత్తం 19,08,091 రూపాయల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద సురా తిరుపాల్‌రెడ్డి, అర్చకులు వెంకట్రావు, సుబ్బారావు, కిరణ్‌స్వామి, ఆలయ సిబ్బంది కాశీ, పోలీస్ సిబ్బంది, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.



హుండీ మొత్తాన్ని లెక్కిస్తున్న దృశ్యం

## తాడిపత్రిని స్వచ్ఛ పట్టణంగా మార్చేందుకు "ఆపరేషన్ క్లీన్ స్వీప్"

తాడిపత్రిటౌన్, మే 29 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో గురువారం "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పేరుతో మెగా పారిశుద్ధ్య డ్రైవ్ కొనసాగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సూచనల మేరకు మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో 36 వార్డుల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని నంద్యాల రోడ్డులో మున్సిపల్ కమిషనర్ స్వయంగా చీపురు పట్టి పారిశుద్ధ్య పనుల్లో పాల్గొనడం విశేషం. ఓపెన్ డ్రైన్లను ఆక్రమించిన ప్రాంతాలను గుర్తించి, జేసీబీల సాయంతో ఆక్రమణలు తొలగించారు. పూడికతో నిండిన డ్రైనేజీల్లో పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టారు. ఈ డ్రైవ్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బందితో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలు, వార్డు సచివాలయ సిబ్బంది, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన రహదారులు, కాలనీలు, ఆలయాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. పట్టణాన్ని ఆదర్శ స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని, తడిపొడి చెత్త వేరుచేసే విధానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని ప్రజల భాగస్వామ్యం లేనిదే పరిశుభ్రత సాధ్యం కాదని కమిషనర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ఈ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని మున్సిపల్ అధికారులు తెలిపారు.

## 31న తైక్వాండో సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుక

తాడిపత్రిటౌన్, మే 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో అయాన్ తైక్వాండో అకాడమీ నిర్వహించిన సమ్మర్ క్యాంప్-2026 ముగింపు కార్యక్రమం ఈ నెల 31వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటలకు తాడిపత్రి పట్టణ సమీపంలోని పుట్లూరు రోడ్డు రైల్వే గేట్ సమీపంలోని గురుకుల పాఠశాల మైదానంలో ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో రికార్డ్ బ్రదర్స్ లక్కీ - విక్కీ వంద కార్లు చేతుల మీదుగా, వంద బైకులు కడుపుపై నుంచి పోయే సాహస స్టంట్ ప్రదర్శించనున్నారు. ఈ స్టంట్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, నోబెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నమోదు కానుంది. ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ భూమా నాగరాగిణి, తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి హాజరుకానున్నారు. ప్రత్యేక అతిథిగా అలీ రోధం యూట్యూబ్ టీం పాల్గొంటుంది. అదేవిధంగా 100 మంది తైక్వాండో విద్యార్థులచే ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అనంతరం క్రీడాకారులకు, బ్లాక్ బెల్ట్ సాధించిన వారికి అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందచేయనున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ వై. వెంకటరావు, నోబెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు పాల్గొననున్నారు. క్రీడాకారులు, తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు తైక్వాండో సాయి, జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు శివయ్య కోరారు.

## .40 సంవత్సరముల భూ సమస్యకు పరిష్కారం

నల్లచెరువు మే 29 ప్రభాతవార్త,

మండల పరిధిలోని జోగన్నపేట గ్రామ పొలం సర్వే నెంబర్లు:253,451 విస్తీర్ణం:1.07 ఇట్టా శ్రీ రాములు తండ్రి ఇట్టా వెంకటసుబ్బయ్య డాక్యుమెంట్ నెంబర్:8200/1987 తేది:26/10/1987 మేరకు కొనుగోలు చేసినప్పటికి దాదాపు 40 సంవత్సరాలు నుండీ పట్టాదారు పాసుపుస్తకములు మంజూరు కాలేదు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రవి నాయక్ క్షేత్రస్థాయిలో విచారణ చేసి ప్రస్తుతం మిగులు భూమిగా ఉన్న భూమికి ఇట్టా శ్రీరాములు పేరు మీద పట్టాదారు పాసుపుస్తకములు మంజురు చేసి అతనికి అందజేశారు పట్టాదారుడు మాట్లాడుతూ 40 సంవత్సరముల సమస్యకు పరిష్కారం చూపారఅని ఇట్టా శ్రీరాములు అధికారులు కు తహసీల్దార్ కు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మి దేవి కి వీఆర్వో జ్యోతి లకు ,వియస్ సిబ్బంది కి కార్యాలయ సిబ్బందికి తమ ఏళ్ళ తరబడి సమష్యకు పరిస్కారం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.



లబ్ధిదారు లకు పరిష్కార పత్రాలను అందజేస్తున్న కలెక్టర్

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



నల్లమాడ మే 29 ప్రభాతవార్త, ప్రజా ఫిర్యాదుల సత్వర, సక్రమ పరిష్కారం కోసం చేపట్టిన "ఒక నెల - ఒక్క నియోజకవర్గం - నాలుగు పర్యటనలు"కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం నల్లమాడ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధ్యక్షతన ఒక నెల ఒక నియోజకవర్గంనాలుగు సమస్యల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్, ఆర్డీవో సువర్ణ, తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో అంజినప్ప, అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఉదయం 10 గంట లకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి విన్నతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 77 వరకు తమ సమస్యలపై వినతి పత్రాలను రాగా, అందులో 42 అర్జీలను పరిష్కరించి లబ్ధిదారులకు పరిష్కార పత్రాలలో అందజేశారు. కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైయస్సార్సీపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం వైసిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి టిడి కేశవరెడ్డి నల్లమాడ మే 29 ప్రభాతవార్త, క్షేత్రస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వైసిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి టిడి కేశవరెడ్డి పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నన్ను నియమించిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో పర్యటించి పార్టీని బలోపేతం చేయడం ద్వారా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసిపి మద్దతుదారుల విజయానికి కృషి చేస్తామన్నారు. సీనియర్ నాయకుడిగా, నల్లమాడ మాజీ సర్పంచ్ గా పనిచేసిన అనుభవంతో ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ అభివృద్ధిలో ముందుకెళ్తామన్నారు. ముఖ్యంగా రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పెరిగిన సాగు ఖర్చులు, మద్దతు ధర లేకపోవడం, భూ సమస్యలపై రైతుల పక్షాన వైసిపి నాయకుల మద్దతుతో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

## ఈకేవైసీ తప్పని సరి

నల్లచెరువు మే 29 ప్రభాతవార్త ,మండలంలోని రేషన్‌కార్డు లబ్ధిదారులు తప్పని సరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తాసిల్దార్ రవినాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ షాపు డీలర్లతో సమావేశం నిర్వహించారు. తాసిల్దార్ మాట్లాడుతూ మండలం లో సుమారు 956 మంది ఈకేవైసీ చేయించుకోవలన్నారు. కార్డుదారులు రేషన్ దుకాణంలో లేదా గ్రామ సచివాలయంలో ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, రేషన్ పంపిణీలో అక్రమాలను అరికట్టడానికి ఈకేవైసీ తప్పనిసరి అన్నారు. ఈకేవైసీ ప్రక్రియ పూర్తిచేసుకోకపోతే రేషన్ సరుకులు నిలిచిపోయే అవకాశం ఉందన్నారు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై డిటి వెంకట రెడ్డి, ఆర్ ఐ లక్ష్మి దేవి రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి నాయకుడి ని పరామర్శ

నల్లచెరువు మే 29 ప్రభాతవార్త, మండల పరిధిలోని ఓరువాయి పంచాయితీలోని పల్లెవాండ్లపల్లికి చెందిన వైయస్సార్సీపి నాయకుడు పల్లె వెంకటరెడ్డి గత కొద్ది రోజుల్లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంగతి విధితమే. అతనిని పరామర్శించడానికి. వైయస్సార్సీపి మండల కన్వీనర్ మండెం రవి కుమార్ రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి.రాష్ట్ర పంచాయతీ స్పోక్ వింగ్ పర్సన్ యనమల ఆనంద్ రెడ్డి. రైతు విభాగం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి పోరెడ్డి వెంకటరెడ్డి. సీనియర్ నాయకులు మాధవరెడ్డి. మాజీ సింగల్ విండో డైరెక్టర్ గోవిందరెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ హైటెక్ రమణ. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం అదే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు - ప్రజా ఫిర్యాదుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి

రాయదుర్గం మే 29 ప్రభాతవార్త

ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేకంగా"ప్రజా ఫిర్యాదుల దినోత్సవం" నిర్వహిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఒక నెల పాటు ఒక నియోజకవర్గంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, ప్రతి శుక్రవారం అధికార యంత్రాంగం గ్రామానికి వెళ్లి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తోందన్నారు. రాయదుర్గం రూరల్ మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో గత శుక్రవారం జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు. గత శుక్రవారం జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు గ్రామానికి వచ్చి ప్రజల నుంచి వినతులు స్వీకరించారని చెప్పారు. ఈరోజు జిల్లా కలెక్టర్ తరఫున జాయింట్ కలెక్టర్ హాజరై ప్రజల సమస్యలను స్వీకరించారని వెల్లడించారు. ఈరోజు మొత్తం 25 ఫిర్యాదులు అందాయని, వీటితో పాటు గతంలో వచ్చిన అర్జీలన్నింటినీ సమీక్షించి పరిష్కారయోగ్యమైన వాటిని నాలుగు వారాల్లో పరిష్కరించాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుండగా, ఇంకా రెండు వారాలపాటు సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా రైతు సోదరులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ సంబంధిత సమస్యలు లేని గ్రామంగా ఉడేగోళంను తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈరోజు అందిన 25 అర్జీలకు కూడా కాల పరిమితి నిర్ణయించి, మరో నెల రోజులలోగా వాటిపై చర్యలు తీసుకునేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ తదితర అధికారులు స్వయంగా గ్రామానికి వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపుతున్నారని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు.


ప్రజల నుండి అర్జెంటు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

# కర్ణాటక మాజీ మంత్రి పావగడ మాజీ ఎంఎల్ఏ వెంకటరమణప్ప మృతి

## పూలమాల వేసి నివాళులు అర్పించిన హిందూపురం ఎంపి బి.కే పార్థసారథి

పెనుకొండ మే29 ప్రభాతవార్త

కర్ణాటక మాజీ మంత్రి పావగడ మాజీ ఎమ్మెల్యే వెంకటరమణప్ప బెంగళూరులోని ఒ ఆసుపత్రి నందు శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు మృతి చెందారు. వెంకటరమణప్ప మృతదేహాన్ని బెంగళూరు నుండి శుక్రవారం ఉదయం పావగడలోని ఆయన సొంత నివాసానికి తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న హిందూపురం ఎంపీ బీ.కే పార్థసారథి, ఆయన తనయుడు యువ నాయకులు బి.కె సాయి కళ్యాణ్ లు పావగడకు చేరుకొని మాజీమంత్రి వెంకటరమణప్ప మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను, వెంకటరమణప్ప తనయుడు పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ బీ.కే పార్థసారథి మాట్లాడుతూ వెంకటరమణప్ప రాజకీయాలలో అజాతశత్రువుగా నిలిచారని, మంచికి మారుపేరుగా పేరు పొందారని, ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి తనయుడు యువనాయకులు బి కె సాయి కళ్యాణ్ ,ఎం పి అల్లుడు శశిభూషన్ పటేల్ ,మాజీ ఎంపిపి నరసింహులు, టిడిపి నాయకులు మునిమడుగు రమేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.


మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ బీ.కే పార్థసారథి

# "ఆపరేషన్ దండాయన"తో నేరాలకు చెక్ - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైమ్ మే 29 ప్రభాతవార్త

ఏపీలో మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారిపై జరుగుతున్న నేరాల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. డీజీపీహరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో మహిళా, శిశు భద్రత విభాగం ఐజీ రాజకుమారి పర్యవేక్షణలో"స్పీడ్ ట్రయల్ మానిటరింగ్" విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహ హింస, పోక్సో కేసుల్లో నేరస్తులపై శిక్షలు పడేలా నేరాల నియంత్రణకు శాఖ కార్యక్రమాల్లో భాగంగా" ఆపరేషన్ దండాయన " ను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడం జరిగిందన్నారు. మహిళలపై జరిగే నేరాలకు సత్వర విచారణ, నేరస్తులకు కఠిన శిక్షలు విధించడం, నేరస్తుల కదలికలపై నిఘా పెట్టడం ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. పోలీసు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారన్నారు. మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రతి కేసులో 60 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. సంచలన కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి శిక్షలు విధించాలని ఆదేశించారు. బాధిత మహిళలకు కౌన్సిలింగ్, న్యాయ సహాయం అందించడంతో పాటు, పునరావృత నేరస్తులు, అనుమానితులపై సెక్యూర్ ఆంధ్ర సిస్టమ్ ద్వారా నిఘా ఉంచాలని చెప్పారన్నారు. దీర్ఘకాల పెండింగ్ కేసులను పునఃసమీక్షించి ప్రాధాన్యతగా చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రజా భాగస్వామ్యంతో"సైబర్ వాచ్" అమలు చేస్తూ, ఇంటెలిజెన్స్ ద్వారా నిఘా పెంచాలని సూచించారన్నారు. నేరాల్లో మార్పు తీసుకురావడానికి సామాజిక కార్యకర్తలతో"పరివర్తన సదస్సులు" నిర్వహించాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల నమోదైన కేసుల్లో వచ్చిన తీర్పులను పాఠశాలలు, కళాశాలల్లో ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో చట్టం పై భయం కలిగించాలని "మహిళలపై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ విధానంతో నిందితులు ఎంతటివారైనా ముందు శిక్షింపబడతారన్నారు. ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు" ఆపరేషన్ దండాయన" నిరంతరం కొనసాగుతుందన్నారు. మహిళల భద్రత కోసం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, ఎలాంటి నేరాన్నీ ఉపేక్షించబోమన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జగదీష్

# ఉద్యోగిగా రైతులకు సేవలు అందించడం దేవుడు ఇచ్చిన గొప్ప వరం

## మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి టౌన్, మే 29, ప్రభాతవార్త

పుట్టపర్తి సాయి ఆరామంలో శుక్రవారం నిర్వహించిన బొల్లంపల్లి సుదర్శన్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీ ఎంఐపీ ప్రాజెక్టు అధికారిగా బొల్లంపల్లి సుదర్శన్ రైతులకు విశిష్టమైన సేవలు అందించారని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగిగా సుమారు 36 సంవత్సరాల పాటు ప్రజలకు అంకిత భావంతో సేవలందిస్తూ, ప్రజల్లోనూ, ప్రభుత్వ వర్గాల్లోనూ, జిల్లా ఉన్నతాధికారుల దృష్టిలోనూ మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా రైతులకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన గొప్ప వరమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో సుదీర్ఘకాలం విజయవంతంగా కొనసాగడానికి ఆయన కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ సతీమణికి, కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో బొల్లంపల్లి సుదర్శన్ ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జీవించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

# మహిళలు, చిన్నారుల భద్రత బలోపేతం కోసం ఆపరేషన్ దండాయన ప్రారంభం

## - స్త్రీరక్ష పోర్టల్, శక్తి యాప్, అత్యవసర సేవల వినియోగంపై అవగాహన - క్రైం అగనెస్ట్ ఉమెన్ నేరాలు కట్టడి చేయడమే ప్రభుత్వం, పోలీసుశాఖల లక్ష్యం - జిల్లా ఎస్పి జగదీష్


మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్


మాట్లాడుతున్న ఏఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరి


పోసర్టను ఆవిష్కరిస్తున్న దృశ్యం


పాల్గొన్న మహిళలు, అధికారులు

తాడిపత్రిఅర్బన్, మే 29 ప్రభాతవార్త

మహిళలు, చిన్నారుల భద్రత బలోపేతం కోసం జిల్లాలో ఆపరేషన్ దండాయన ప్రారంభించడం జరిగిందని జిల్లా ఎస్పి జగదీష్ పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణ సమీపంలోని బొజ్జయ్య ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మహిళలు, చిన్నారుల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా స్త్రీరక్ష పోర్టల్, శక్తి యాప్, అత్యవసర సేవల వినియోగంపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ క్రైం అగనెస్ట్ ఉమెన్ నేరాలు కట్టడి చేయడమే ప్రభుత్వం, పోలీసుశాఖల లక్ష్యమన్నారు.

మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం మరియు చట్టాలపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. స్త్రీరక్ష పోర్టల్, శక్తి యాప్ టీమ్ సేవలు, పోలీస్ స్టేషన్లలో లభించే అత్యవసర సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే గృహహింస, మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు మరియు సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోకూడదని సూచించారు. పోక్సో చట్టం, మహిళల ఆస్తి హక్కులపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్యలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ప్రయాణాల్లో మరియు కొత్త ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. వేధింపులు ఎదురైతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. తమ హక్కులను తెలుసుకుని సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100, 112కు కాల్ చేయాలని జిల్లా ఎస్పి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరి, తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి, తాడిపత్రి టౌన్ సిఐ ఆరోహణరావు, పెద్దవడుగూరు సిఐ రామసుబ్బయ్య, యాడికి సిఐ శ్రీనివాసులు, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు భూమా నాగరాగిణి, అడ్వకేట్ మరియు లయన్స్ క్లబ్ మెంబర్ జ్యోతి, అడ్వకేట్ ఫరీదా, అడ్వకేట్ నబీన, తాడిపత్రి రూరల్ ఎస్ఐ ధరణిబాబు, తాడిపత్రి టౌన్ ఎస్ఐలు గౌస్‌బాషా, దయాకర్, పెద్దపప్పూరు ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# తిమ్మమ్మ మర్రిమానును దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి పి.లోకనాథం

నంబులపూలకుంట, మే 29 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే ప్రముఖ ప్రసిద్ది చెందిన కదిరి ప్రాంత తిమ్మమ్మ మర్రి మానును శుక్రవారం కదిరి జూనియర్ సివిల్ జడ్జి పి.లోకనాథం సందర్శించారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు.


జూనియర్ సివిల్ జడ్జిని సన్మానిస్తున్న దృశ్యం

# తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే రూ.5 లక్షల విరాళం

గుంతకల్లు, మే 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం 5 లక్షలు విరాళంగా అందజేశారు. మంగళగిరిలో జరిగిన మహానాడులో పార్టీ నిధి కింద చెక్కు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇదిలా ఉండగా కార్యకర్తల సంక్షేమ నిధికి రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రులు అందజేస్తున్న విరాళాల్లో భాగంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కూడా తన వంతుగా 5 లక్షలు అందజేశారు.


ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# మహిళా సాధికారతలో టీడీపీదే అగ్రస్థానం

## - మహానాడులో 33 శాతం రిజర్వేషన్ ప్రకటన చారిత్రాత్మకం -మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమలమ్మ

తాడిపత్రిటౌన్, మే 29 ప్రభాతవార్త

మహిళా సాధికారత అనేది మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొంకరి కమలమ్మ అన్నారు. ఇటీవల జరిగిన మహానాడు వేదికగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఆమె కొనియాడారు.

శుక్రవారం తన కార్యాలయంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ "మహిళలకు రాజకీయ స్వేచ్ఛ, సముచిత స్థానం కల్పిస్తూ టీడీపీ తీసుకున్న నిర్ణయం అభినందనీయం. ఈ నిర్ణయం ఎంతో మంది మహిళలకు గృహానికే పరిమితం కాకుండా ప్రజా సేవలో భాగస్వామ్యులయ్యేందుకు బాటలు వేస్తుంది" అన్నారు. విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించి, తొలి మహిళా స్పీకర్‌ను నియమించి, రాష్ట్రానికి డ్వాక్రా సంఘాలను పరిచయం చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదే అన్నారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం నుంచి సామాజికంగా, రాజకీయంగా ప్రోత్సహించడం వరకు ప్రతి దశలోనూ టీడీపీ పాత్ర మరువలేనిదని కమలమ్మ గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వ పథకాలను ప్రస్తావిస్తూ మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా 12 లక్షల డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేసి, 1.12 కోట్ల మంది మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించారు. దీపం-2.0 తో ఉచిత గ్యాస్ సిలెండర్లు అందిస్తూ మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఆమె పేర్కొన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వేధింపులు, దాడులపై ఎలాంటి రాజీ లేకుండా చట్టం తన పని తాను చేస్తుందనే నమ్మకాన్ని మహిళల్లో కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు.


మాట్లాడుతున్న కమలమ

# శ్రీవారి జన్మనక్షత్రం స్వామి సందర్భంగా గిరి ప్రదక్షిణ - పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

కదిరి, మే 29 ప్రభాతవార్త

ప్రసిద్ది నవనరసింహ క్షేత్రాలలో ప్రహ్లాద సమేతంగా స్వయంభూగా వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహ క్షేత్రంలో శ్రీవారి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో స్తోత్రాద్రి గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఈ క్షేత్రానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్తోత్రాద్రి భక్తులకు కదిరి కొండగా ప్రసిద్ది చెందింది. ఇక్కడ శ్రీ కొండల లక్ష్మినరసింహస్వామి, కాటమ రాయుడు వెలసి ఉన్నారని, శ్రీవారు ఈ ప్రాంతంలో పాదం మోపారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలో ప్రతి నెలా స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహించి గిరి ప్రదక్షిణలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పారవశ్యంతో పాల్గొంటున్నారు. గోవింద నామస్మరణల మధ్య సాగిన ఈ గిరి ప్రదక్షిణ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గిరి ప్రదక్షిణలో భక్తులకు ఆలయ అధికారులు, శ్రీ లక్ష్మినరసింహస్వామి సేవా సమితి సభ్యులు ప్రసాదం, మజ్జిగ పాకెట్లు, నీళ్ల బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ ఖాద్రి లక్ష్మినరసింహస్వామి గిరి ప్రదక్షిణలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారని మొదట వందమందితో ప్రారంభించిన గిరి ప్రదక్షిణ నేడు వేలాది మందికి చేరుకున్నారని, ఇంత పెద్ద ఎత్తున గిరి ప్రదక్షిణకు వస్తున్న భక్తులకు ఇక్కడ వసతులు కల్పించాలని కోరారు.


గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు


గిరి ప్రదక్షిణలో పాల్గొన్న రిటైర్డ్ ఐఏఎస్ రమణారెడ్డి

# త్వరలోనే కొత్త పింఛన్లు - ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం క్రైమ్ 29, ప్రభాతవార్త

త్వరలోనే కొత్త పింఛన్లు ప్రభుత్వం అందిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆయన స్వయంగా తీసుకొని. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీటిలో కొన్నింటికి తక్షణమే పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 45 గ్రీవెన్స్‌లు నిర్వహించామన్నారు. వీటిలో 1026 అర్జీలు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు 997 అర్జీలను పరిష్కరించామన్నారు. మిగిలిన అర్జీలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కొన్ని కోర్టు సమస్యల వల్ల పరిష్కరించలేని పరిస్థితి ఉందని..వీటిని స్పష్టంగా అర్జీదారులకు చెప్పినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు అర్హత ఉన్న ఏ ఒక్కరికైనా పథకం అందాల్సిందేనని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకమైనా సరే అర్హత ఉంటే కచ్చితంగా అందుతుందని ఆయన అన్నారు.


విభిన్న ప్రతిభావంతుని సమస్య వింటున్న ఎమ్మెల్యే

# అధికార అండ..కరుగుతోంది కొండ..!


రాయలచెరువుకు 'ఐకాన్' వంటి చెరువు వైపు దూసుకొస్తున్న విధ్వంసం


చింతలాయపల్లి గుట్టను రొట్టెముక్కను తిన్నట్లు తింటున్న అక్రమ తవ్వకాలు



లక్షుంపల్లి నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు

( మొదటి పేజీ తరువాయి ) పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులకు అక్రమార్కులతో మామూళ్లు ముడుతుండటంతోనే నవ్వి పోదురు గాక మాకేటి సిగ్గు అన్నట్లు చలనం లేకుండా ఉన్నారనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ఃప్రజల్లో పెరుగుతున్న అసహనం

చింతలాయపల్లి సమీపంలోనూ, లక్షుంపల్లిలోని మాన్యం భూముల్లోనూ,యాడికి-కోనుప్పలపాడు మధ్యన నెలల తరబడి అక్రమంగా మట్టి తరలింపు చేపట్టినా పట్టించుకునేనాథుడే లేరు. పిన్నేపల్లి చెరువులో మట్టి తరలింపు కూడా ఆధిపత్య పోరుతో తరచూ వివాదాస్పదంగా మారుతోంది. ఇలా అక్రమంగా మట్టి తరలింపు చేపడుతున్న వారికే రెవెన్యూ కార్యాలయంలో రెడ్‌కార్పెట్ వేసి గౌరవిస్తుండటం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితిని చూసి అక్రమార్కులు, అధికారులూ కుమ్మక్కే కదా అని అక్రమాలపై ఫిర్యాదు చేయడానికి కూడా ప్రజలు ముందుకు రావడం లేదు. తాము కూడా అధికారంలోకి వస్తే ఇవే మార్గాలు అనుసరించి సంపాదించుకోవచ్చులే అని ప్రతిపక్ష నాయకులు, తామెంత ఘాటుగా స్పందించినా అధికారుల చర్యలు శూన్యమని, ఏదో ఒక నాయకుడు నయానో ..భయానో ఒత్తిడి తెస్తున్నారని ప్రజాసంఘాల నాయకులు మిన్నకుండిపోవడంతో అక్రమార్కులు, అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా చలామణి అవుతోంది. ఇక మండలంలోని విలువైన మాన్యం భూములపై దేవాదాయ శాఖ ఎప్పుడో పట్టు కోల్పోయిందని, అవి అక్రమార్కులకు వరంగా మారాయి గాని, ఆలయాలకు ఏ మాత్రం ప్రయోజనకారిగా లేవని జనం గగ్గోలు పెడుతున్నారు. స్థానిక నాయకులు చేస్తున్న ఈ మట్టిదోపిడీని చూసి ప్రజల్లోనే కాదు అధికార పార్టీ గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తల్లోనూ అసహనం పెరిగిపోతోంది.

### ఃఅధికారుల అండ..కరుగుతోంది కొండ

ఎక్కడైనా అడపా దడపా అధికారులు తమ అధికారాన్ని ఉపయోగించి అడ్డుకట్ట వేసే చర్యలకు దిగితే పెద్దల పేరు చెప్పి తప్పించుకుంటున్నారు. ఇక్కడి ప్రజా ప్రతినిధి ఇలాంటి వాటిని ప్రోత్సహించకపోయినా అధికార అండతో కొండలను, గుట్టలను కరిగించేస్తున్నారు. తొలుత కొండల కింది భాగాన్ని తవ్వుకుంటూ చదును చేసి, ఆ చదును చేసిన భాగాన్ని మీరే వాడుకోవచ్చని సమీప రైతులకు మాయమాటలు చెబుతుండటంతో ఆ రైతులు కూడా ఈ మట్టి తవ్వకాలపై ఫిర్యాదులు చేయడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అప్పటికీ ఎవరైనా అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదు చేసిన వారి పేర్లు అక్రమార్కులకు చెప్పి దాడులకు తెగబడేలా అధికారులు పూనుకుంటూ అపఖ్యాతి పాలవుతున్నారనే ఆరోపణలున్నాయి.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ అక్రమ మట్టి తవ్వకాలపై దృష్టిసారించి కఠిన చర్యలు చేపట్టాలని,లేకపోతే మండలంలోని మాన్యాలు, కొండలు, గుట్టలు త్వరలోనే కనుమరుగవుతాయని ప్రజలు పేర్కొంటున్నారు.

# భయపెట్టాలనుకుంటున్నారు... కానీ భయపడేది లేదు!

## - కూటమికి వైఎస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి వార్నింగ్ - అధికారం అండగా అక్రమాలా..? ప్రశ్నించిన వారిపై కూటమి కక్షసాధింపు రాజకీయాలా..?

అనంతపురం, మే 29 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిని జిల్లా జైలులో వైఎస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ములాఖత్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నందుకే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ కక్షసాధింపుకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై గళం విప్పిన నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లు, అక్రమ కేసులు, అరెస్టులతో వైఎస్సార్సీపీ నాయకులను భయపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. అయితే ఇలాంటి కేసులు, బెదిరింపులు, అరెస్టులకు వైఎస్సార్సీపీ నాయకులు భయపడరని, ప్రజల హక్కుల కోసం తమ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను ఇబ్బందులకు గురిచేయడం ద్వారా కూటమి ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రజల కోసం ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, జైలుకు పంపడం ద్వారా నిజాలను దాచలేరు. రాజకీయ కక్షసాధింపులకు వైఎస్సార్సీపీ భయపడదు. ప్రజా సమస్యలపై మా పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి నేతలు


తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డిని పరామర్శించి బయటికి వస్తున్న వైకాపా నేతలు